Aum Sri Sai Ram
**Sri Sathya Sai Seva Organisations**
ANDHRA PRADESH

Er.S.G.Chalam, B.E.,
State President

Geetanjali, 50-50-24/C
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

తేది 14.10.2019

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

1. **నవంబరు, 2019 - ప్రశాంతి సేవ :**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 94వ జన్మదిన వేడుకల సందర్భంగ మన రాష్ట్రానికి నవంబరు 15 నుండి నవంబరు 30 వరకు సేవ చేసుకొనే భాగ్యం మనకు స్వామి ఇచ్చారు. నవంబరు 18-24 వరకు వచ్చు అశేష జనవాహినికి ఉచిత ప్రసాదవితరణ బాధ్యతలు కూడా మన రాష్ట్రానికే ఇవ్వడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతం. జిల్లా అధ్యక్షులు, జిల్లా సమన్వయకర్తలు అందరు కృషి చేసి, సమితి కన్వీనర్లను ప్రోత్సహించి సర్క్యులర్-40, తేది 01.08.2019లో తెలియపరచిన విధంగా ఆరోగ్యవంతమైన, శిక్షితులైన సేవాదళ్ (స్త్రీ, పురుషులు, యువత)ను కేటాయించిన సంఖ్య తగ్గకుండా పంపించవలెను.

2. **అఖిల భారత ఆధ్యాత్మిక సదస్సు :**

అఖిల భారత అధ్యక్షుల ఆదేశానుసారంగా, నవంబరు 20,21 తేదీలలో ప్రశాంతినిలయంలో జరుగబోవు అఖిల భారత ఆద్యాత్మిక సదస్సునకు సమితి కన్వీనర్లు తప్పనిసరిగ హాజరు కావలెను. నవంబరు 19న రిజిస్ట్రేషన్ చేసుకొని, 20-21 తేదీలలో సదస్సులో పాల్గొని 21వ తేదీ సాయంత్రం తిరుగు ప్రయాణంనకు ఏర్పాటు చేసుకొనవచ్చును. జిల్లా అధ్యక్షులు సమితి కన్వీనర్లకు స్వయంగా తెలియజేసి హాజరగునట్లు ప్రోత్సహించవలెను.

3. **ఫేజ్-3 సేవాదళ్ శిక్షణా తరగతులు:**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో సేవాదళ్ శిక్షణా తరగతులు అఖిల భరత స్థాయిలో ఫేజ్-1, రాష్ట్ర స్థాయిలో ఫేజ్-2 విజయవంతంగా నిర్వహించడమైనది.

జిల్లా స్థాయిలో సమితి కన్వీనర్ల కొరకు నిర్ణయించిన ఫేజ్-3 సేవాదళ్ శిక్షణా తరగతులు కూడా ఎంతో ఆశక్తితో రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలలో విజయవంతంగా పూర్తి అవుతున్నందుకు చాలా సంతోషము.

ఈ సేవాదళ్ శిక్షణ కార్యక్రమమునకు రాష్ట్ర, జిల్లా, సమితి స్థాయిలలో ఉన్న అందరు పదాధికారులు తప్పక హాజరై శిక్షణను పూర్తి చేసుకొనవలెను. ఈ శిక్షణ ముఖ్యోద్దేశం మనలను మనం భగవంతునిచే నిర్మితమైన

సంస్థకు పునరంకితం చేసుకొని దాని అంతరార్థమును గ్రహించుట. కావున అందరు పదాధికారులు తప్పక ఈ శిక్షణలో పాల్గొనవలెను.

ఫేజ్-3 శిక్షణా తరగతులలో ఎవరైనా పొరపాటున హాజరు కాలేనిపక్షంలో జిల్లా, సమితి స్థాయిలో ఉన్న పధాదికారులందరికీ జిల్లా స్థాయిలో ఒక శిక్షణా శిబిరం ఏర్పాటుచేసి పూర్తి చేయవలెను.

వాటి వివరములను రాష్ట్ర కార్యాలయమునకు ముందుగ తెలియజేయవలెను.

4. ప్రశాంతి సేవ (పి.ఎస్) రాష్ట్ర సమావేశ ముఖ్యాంశములు :

అక్టోబర్ నెల 13వ తారీఖున విజయనగరం ఓం మందిరంలో రాష్ట్ర స్థాయిలో ప్రశాంతి సేవ జిల్లా సమన్వయకర్తలు మరియు సభ్యుల సమావేశము జరిగినది. ఈ సమావేశంలో క్రింది ముఖ్య విషయములను చర్చించుట జరిగినది. వీటిపై జిల్లా అధ్యక్షులు దృష్టి సారించవలెను.

- మొత్తం రాష్ట్రంలో 50 మంది పి.ఎస్ సభ్యులు డ్యూటీకి హాజరు కానందువలన డిస్క్వాలిఫై అయ్యారు. జిల్లా అధ్యక్షులు జిల్లా పి.ఎస్ సమన్వయకర్తతో కలిసి మీ జిల్లాలో డిస్క్వాలిఫై అయినవారిని మరల పి.ఎస్ సేవకు పంపించవలెను.
- సమితులలో చురుకుగా ఉన్న వారిని గుర్తించి అట్టి వారిని కొత్తగా గురుపూర్ణిమ తదుపరి ఏర్పాటుచేసే పి.ఎస్ శిక్షణా తరగతులకు ఎంపిక చేయవలెను.
- ప్రస్తుతం ఉన్న పి.ఎస్ సభ్యులను సమితి/జిల్లా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేటట్లు చర్యలు తీసుకొనవలెను.
- జిల్లా సమావేశాలలో వీరికి తగిన సమయం, ప్రాధాన్యత ఇవ్వవలెను.

సదా సాయి సేవలో

(ఎస్.జి.చలం)